

# మనం

తూర్పు పశ్చిమ, కృష్ణ జిల్లాలు

శనివారం 22- 03 - 2025

4 పేజీలు




# పవన్ వ్యాఖ్యలతో డీలా పడ్డ జనసేన శ్రేణులు

**సీఎంగా పవన్ను ఇంకెప్పుడు చూడాలి అంటూ జనసేన శ్రేణుల వ్యాఖ్యానాలు**

భీమవరం, మార్చి 21,మనం బ్యూరో :ఇటీవల శాసనసభసమావేశాల అనంతరం జరిగిన ముఖ్యమంత్రి,మంత్రులు,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సమావేశంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యల తో జనసైనికులు డీలా పడిపోయారు. ప్రధానమంత్రి మోడీ మూడుసార్లు ప్రధానమంత్రి చేసినట్లుగా, ఈ రాష్ట్రం ప్రక్షాళనకు,దారిలో పడాలంటే మరో మూడు పర్యాయాలు సీఎంగా చంద్రబాబు నాయుడు ఉండాల్సిందేనని పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలతో జనసేన శ్రేణులు, కాపు సామాజిక వర్గం, అభిమానులు సందిగ్ధం లో పడినట్లు చెబుతున్నారు.

**సీఎంగా పవన్ ని చూసే ది ఇంకెప్పుడు అని జన శ్రేణులు వ్యాఖ్యానం**

ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ ని చూడాలని చూడాలని జనసేన శ్రేణులు, అభిమానులు కాపు సామాజిక వర్గం బలంగా కోరుకున్నారు. అయితే గతంలోనూ రెండు పర్యాయాలు, ఇప్పుడు మూడు పర్యాయాలు సీఎంగా చంద్రబాబు ఉండాలని కోరుకుంటూన్నా అంటూ పవన్ వ్యాఖ్యానాలు చేయడంతో జనసైనికులుకు పవన్ కళ్యాణ్ అంతర్యం అంతు పట్టకుండా ఉంది. మూడు పర్యాయాలు తరువాత అయితే పవన్ వయసు 70, చంద్రబాబు వయసు 90 దాటవా అంత వయసు వచ్చిన తర్వాత ఇంకేమీ ఉత్సాహంగా చేస్తారు అని మరికొందరు వ్యాఖ్యానిస్తున్నారు.

**అప్పుడు జోగయ్య సూచనపట్టించుకోలేదు**



**ఇప్పుడెమో ఇలా, అంతర్యం ఏంటో**

ఎన్నికల ముందు కాపు సంక్షేమ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ ఎంపీ చేగొండి వెంకట హరి రామ జోగయ్య సీఎం అవ్వాలంటే కూటమిలో జనసేన 45 సీట్లు తీసుకోవాలని సూచించిన విషయం తెలిసిందే. ఆయన చెప్పిన ఆ మాట లెక్కచేయకుండా కేవలం 21 సీట్లు మాత్రమే పవన్ కళ్యాణ్ తీసుకున్నారు. ఆ విషయాన్ని అలా వదిలేసినా ఇప్పుడు మళ్లీ ఎక్కడ చూసినా ఎంతసేపు సీఎం చంద్రబాబు మూడు పర్యాయాలు సీఎం గా ఉండాలని పదేపదే పవన్ కళ్యాణ్ డప్పు కొట్టడం జన శ్రేణులకు, కాపు సామాజిక వర్గానికి జీర్ణించుకోలేని పరిస్థితి నెలకొంది. పవన్ కళ్యాణ్ సీఎం గా చూడాలని జనసేన శ్రేణులు కాపు సామాజిక వర్గం అభిమానులు బలంగా కోరుకున్న విషయం తెలిసిందే. అయితే ఇప్పుడు పవన్ కళ్యాణ్ అలాంటి ప్రస్తావన ఎక్కడా తీసుకురాకపోవడంతో జన శ్రేణులు కాపు సామాజిక వర్గం డైలమాలో పడిపోయారు.

**రాబోయే కాలంలో పవన్ కు ప్రతికూల ప్రభావం తప్పదేమో?**

డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఎంతసేపు సీఎం చంద్రబాబు జపం చేస్తుంటే రాబోయే కాలంలో జన సైనికులు, కాపు సామాజిక వర్గం, అభిమానులు నుంచి ప్రతికూల ప్రభావం ఉంటుందేమోనని ఊహగానాలు వెళ్లు వెత్తుతున్నాయి. పవన్ కళ్యాణ్ సీఎం పట్ల ఆసక్తి లేనప్పుడు మనం ఆయనను గెలిపించవలసిన పని ఏంటి, అవసరం ఏముంది అనే భావం కలిగిన ఆశ్చర్యపడక్కర్లేదని మరికొందరు జనసైనికులు వ్యాఖ్యానిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ రాబోయే కాలంలో కూటమి ప్రభుత్వం ఇలాగే ఉంటుందా, లేక పవన్ కళ్యాణ్ సీఎం కానప్పుడు అభిమానులు పవన్ కళ్యాణ్ కు మద్దతు ఇస్తారా వదిలేస్తారా అనేది వేచి చూడాల్సిందే మరి.

## నవతరం కార్యక్రమాన్ని సమర్ధవంతంగా అమలు చేయ్యాలి





రాజమహేంద్రవరం, మార్చి 21, మనం న్యూస్ :నవోదయం 2.0 కార్యక్రమం ముఖ్య ఉద్దేశంలో భాగంగా నవతరం కార్యక్రమాన్ని మరింత సమర్ధవంతంగా అమలు చెయడం, ప్రజల్లో అవగాహన, చైతన్యం కలిగించే కార్యక్రమాలు చేపట్టి నాటు సారా మహమ్మారి తరిమికొట్టి రాష్ట్రం నుండి నాటు సారా మహమ్మారి తరిమికొట్టాలని ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ శ రాహుల్ దేవ్ శర్మ పేర్కొన్నారు. శుక్రవారం తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో ఉత్తర ఎక్సైజ్ స్టేషన్ మరియు దక్షిణ ఎక్సైజ్ స్టేషన్ లో ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ శ రాహుల్ దేవ్ శర్మ స్టేషన్లను సందర్శించి రికార్డులు తనిఖీ చేసిన పిదప స్టేషన్ హౌస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నాటు సారా, బెల్ట్ మరియు గంజాయి కేసులు సమాచారం తెలుసుకున్నారు. ఎ .బి. సి. కేటగిరీ గ్రామాలను గ్రీన్ (సారా రహిత) గ్రామాలుగా మార్చడం గురించి చర్చించి తగు సూచనలు చేశారు. సంఘ విద్రోహులను గుర్తించి బైండోవర్ కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా వ్యవస్థలో చాప కింద నీరులా ప్రజలు మరియు విద్యార్థుల జీవితాలను చిన్నాభిన్నం చేస్తున్న "గంజాయి" మరియు "డ్రగ్స్" "ను పూర్తిగా నిర్మూలించడం. గత నవోదయం స్ఫూర్తిగా తీసుకొని ప్రభుత్వం ఆధునిక సాంకేతికతను జోడించి సరికొత్త ప్రణాళికతో నవోదయం 2.0 ద్వారా రాష్ట్రాన్ని నాటుసారా, గంజాయి, డ్రగ్స్ రహిత రాష్ట్రంగా దేశంలోనే అగ్రస్థానంలో నిలబెట్టేందుకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ మరియు ఎన్ఫోర్స్మెంట్ అధికారి సీహెచ్. లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# జగన్ ను కలిసిన రమణ



ఉప్పలగుప్తం. మార్చి 21 మనం న్యూస్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ను తాడేపల్లిలో గురువారం సాయంత్రం ఉప్పలగుప్తం కు చెందిన వైసిపి సేవాదళ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెయ్యల రమణ మర్యాదపూర్వకంగా కలిశారు.ఎం ఎల్ సి బొమ్మి ఇజ్రాయిల్ సమక్షంలో జగన్ ను కలిసిన రమణ వైసిపి బలోపేతానికి తన వంతు కృషి చేస్తున్నట్టు జగన్ కు వివరించానని కష్టపడి పనిచేసే కార్యకర్తలకు తప్పకుండా గుర్తింపు లభిస్తుందని

## కృష్ణాజిల్లా పెనమలూరు నియోజకవర్గం, యనమలకుదురు, ఇందిరానాయక్ నగర్ లో టీమ్ మక్కా ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు కార్యక్రమం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను గారు పాల్గొని, ఇఫ్తార్ విందును ప్రారంభించారు.



ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి అమ్మిశెట్టి వాసు, ఏపీఐఐసీ డైరెక్టర్ మండలి రాజేష్, డాక్టర్ కొండవీటి సంతోష్ కృష్ణ, కొండవీటి ఈశ్వరరావు, తాడిగడప అధ్యక్షులు తాతపూడి గణేష్, చోటు బేగ్, పటాన్ ఆరిఫ్ ఖాన్, షేక్ జమీర్, ఇమ్రా న్, అన్వర్ బేగ్, ఎండి ఇర్ఫాన్, ముస్లిం మత పెద్దలు మత గురువులు పాల్గొన్నారు.

# స్వచ్ఛమైన త్రాగునీరు రెండుపూటలూ పుష్కలంగా ప్రతి కుటుంబానికి అందించుటయే ఎన్డీఏ కూటమి లక్ష్యం



**అందరికీ సురక్షితమైన త్రాగునీరు అందినప్పుడే అభివృద్ధి సాధ్యం**

**లంకలకోడేరు గ్రామంలో మంచినీటి పథకాలకు రూ 2.50 కోట్లు అభివృద్ధి పనులకు శ్రీకారం.**

**రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు ...**

పాలకొల్లు, మార్చి 21,మనం ప్రతినిధి :గత ప్రభుత్వం త్రాగు వ్యవస్థలను భ్రష్టు పట్టించాయని,ఎన్డీఏ ప్రభుత్వం మంచినీటి పథకాలకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని మంత్రి రామానాయుడు అన్నారు. శుక్రవారం పాలకొల్లు మండలం లంకలకోడేరు,చినపేటలో రూ 2.50 కోట్లతో మంచినీటి పథకాలకు భూమిపూజలు, శిలాఫలకాన్ని మంత్రి రామానాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం జలజీవన్ మిషన్ కు ప్రభుత్వం వాటా చెల్లించక లేకపోవుట వలన రాష్ట్రంలో మంచినీటి పథకాలకు నిధులు లేక రక్షిత మంచినీటిని ప్రజలకు అందించ లేకపోయారన్నారు. 2013 నారా చంద్రబాబు నాయుడు పాదయాత్రలో రాత్రి 11 గంటలకు లంకలకోడేరు చెరువును ఫ్లాడ్ లైట్లతో చూపించడం జరిగింది అన్నారు. 12 అడుగుల లోతున కిక్కిస పేరుకు పోయిందని, సుమారు 20 గ్రామాలకు మంచినీటి సరఫరా అవుతుందని తెలియ జేశామన్నారు. 2014 లో 2.50 కోట్లతో మంచినీటి పథకాలకు అభివృద్ధి చేశామన్నారు. కొంతకాలం తర్వాత మెయింటెన్స్ లేక నిధులు లేక 20 గ్రామాలు సరఫరా అటు నుంచి కనీసం లంకలకోడేరు గ్రామానికి మంచినీటినికి ఇబ్బందులు వచ్చాయన్నారు. గత ప్రభుత్వంలో కుళాయి నీళ్లు మొక్కలకు, కల్లాపుకు పనికి వచ్చేవని,అన్నం వద్దుకోవడానికి వాడితే బియ్యం రంగు మారేదని అన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జలజీవన్ మిషన్ కు పూర్వ వైభవం తీసుకువచ్చి రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి స్వచ్ఛమైన త్రాగునీటిని రెండు పుటలూ పుష్కలంగా అందిస్తామన్నారు.రాష్ట్రం రూ 14 లక్షల కోట్లు లోటు బడ్జెట్ ఉన్నను, అసలు, వడ్డీలు కడుతూ పేదవారి మీద భారం పడకుండా అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు.ఒకేసారి పెంచిన పెన్షన్లు పంపిణీ,అన్నా క్యాంటీన్లు, దీపం-2 పథకం ద్వారా మహిళలకు మూడు గ్యాసు సిలిండర్లను పంపిణీ చేస్తున్నామన్నారు. మే నాటికి అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు రూ 20 వేల రూపాయల ఆర్థిక సాయం, వచ్చే విద్యా సంవత్సరం లోపుగా తల్లికి వందనం ద్వారా ఒక్కొక్కరికి రూ 15 వేలు చొప్పున అమలు చేస్తామన్నారు. విద్యా సంవత్సరంలోపుగా 16500 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తామని, విద్యా,వైద్యానికి అత్యంత ప్రాధాన్యతను, రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని మంత్రి రామానాయుడు అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టరు జి.గీతాబాయి,తహశీల్దారు వై.దుర్గాకిషోర్,యంపిడివో యన్.యన్.ఉమామహేశ్వర రావు,డిఇ పి.శ్రీనివాస రావు, ఈవోపిఆర్డి టి.మూర్తిబాబు, జడ్పిటిసి సభ్యులు నడపన గోవిందరాజుల నాయుడు, యంపిపి చిట్టూరి కనకలక్ష్మి, ఎంపీటీసీ ఆకుల ధనలక్ష్మి, గ్రామ సర్పంచి చొప్పల రజని, నాయకులు కోడి విజయ భాస్కర్,ఉన్నమట్ల కబర్ధి, పాముల రజనీకుమార్, గొట్టుముక్కల సూర్య నారాయణ రాజు, పెనుమత్స రామబద్ధిరాజు,అందే కోటివీరభద్ర రావు,నల్లమోతు సత్య వరప్రసాదు,తాళ్ళూరి విజయలక్ష్మి,తాళ్ళూరి ప్రకాశరావు, పెనుమత్సవెంకట సూర్యనారాయణ రాజు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# రోడ్ల నిర్మాణాలను పూర్తి చేసి 99.27 శాతం లక్ష్యాలు పూర్తి




**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

భీమవరం, మార్చి 21,మనం బ్యూరో :జిల్లాలోని అన్ని మండలాల్లో 55.37 కిలోమీటర్లు సిమెంట్ రోడ్లు పనులు ప్రారంభించి, నేటికి 53.54 కిలోమీటర్లు సిమెంట్ రోడ్ల నిర్మాణాలను పూర్తి చేసి 99.27 శాతం లక్ష్యాన్ని సాధించినట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.రాష్ట్ర సచివాలయం నుండి శుక్రవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు పంచాయతీరాజ్ శాఖ మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలు సిమెంట్ రోడ్లు, గోకుల్ షెడ్లు, ఫారం పాండ్స్ పురోగతిపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, డ్వామా పి.డి డాక్టర్ కేసిహెచ్ అప్పారావు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన కళ్యాణ్ మాట్లాడుతూ గ్రామీణ పేద ప్రజలకు రాష్ట్రవ్యాప్తంగా ఉపాధి హామీ పథకంలో భాగంగా 57.91 లక్షల కుటుంబాలకు 97.42 లక్షల మంది ఉపాధి కూలీలకు పని కల్పించామన్నారు. ఎండలు తీవ్రంగా ఉన్నందున ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపాధి కూలీలు ఉదయం తొందరగా పని ప్రదేశాలకు హాజరై ఉదయం 11.00 గం.ల లోపు పని ముగించాలని సూచించారు. అధిక ఉష్ణోగ్రత వలన పని ప్రదేశాల్లో ఉపాధి కూలీలకు త్రాగునీరు, షెడ్లు ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించారు. రాష్ట్రంలో ఇప్పటివరకు మూడువేల 346 కిలోమీటర్లు సిమెంట్ రోడ్లను పూర్తి చేశామన్నారు. మార్చి నెలాఖరు నాటికి వివిధ దశలలో ఉన్న పనులన్నీ పూర్తి చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.ఈ సందర్భంగా పశ్చిమగోదావరి జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధించిన అధికారులతో కలసి పాల్గొన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో అన్ని మండలాల్లో కలిపి 55.37 కిలోమీటర్లు సిమెంట్ రోడ్లు పనులు మొదలుపెట్టి ఇప్పటివరకు 53.54 కిలోమీటర్లు సిమెంట్ రోడ్లు నిర్మించి 99.27 శాతం పనులును పూర్తి చేసి రాష్ట్రంలో మూడవ స్థానంలో ఉండటంతో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం ద్వారా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన సిమెంట్ రోడ్లు మిగిలి ఉన్న కొద్దిపాటి పనులను ఈ నెలాఖరు నాటికి పూర్తి చేస్తామని అన్నారు. ఉపాధి హామీ పనుల్లో ఈరోజు వరకు ఒక లక్ష 1,977 కుటుంబాలకు చెందిన ఒక లక్ష 46,780 మందికి 36 లక్షల 45,149 పని దినాలు కల్పించగా 3,397 కుటుంబాలకు వంద రోజులు పని కల్పించడం జరిగిందన్నారు. జిల్లాలో 950 గోకుల్ షెడ్లు మంజూరు అయి పనులు చేపట్టగా ఇప్పటివరకు 354 గోకుల్ షెడ్లు పనులు పూర్తి పూర్తి అయ్యాయన్నారు. 556 గోకుల్ షెడ్లు పనులు పురోగతిలో ఉన్నాయని అన్నారు. వివిధ దశలో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయడానికి సంబంధిత అధికారులు ఆదేశించినట్లు తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో డ్వామా పీడీ డా. కె సి హెచ్ అప్పారావు, పంచాయతీరాజ్ ఎస్ఇ కె.శ్రీనివాస్, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఇ బి.నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

మనం

శనివారం 22 - 03 - 2025

## నీలాద్రి రావు పేట శివాలయానికి ధూప దీప నైవేద్యం పథకం ఏర్పాటు చేయించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

### ఎమ్మెల్యేని ఘనంగా సత్కరించిన ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు



కాకినాడ జిల్లా జగ్గంపేట మార్చి 21: జగ్గంపేట మండలం ఇర్రిపాక ఎమ్మెల్యే స్వగృహంలో టిటిడి బోర్డు మెంబర్, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ను ఆలయ శాసవస్త్రంతో ఘనంగా సత్కరించిన గండేపల్లి మండలం నీలాద్రి రావు పేట శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత రామలింగేశ్వర స్వామి వారి దేవాలయం కమిటీ సభ్యులు అర్చకులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీలాద్రి రావు పేటలో వేంచేసి ఉన్న శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత రామలింగేశ్వర స్వామివారి దేవస్థానం కు ధూప దీప నైవేద్యం పథకంలోకి ఈ ఆలయాన్ని చేర్చేందుకు విశేష కృషి చేసిన జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ప్రతినెల 10,000 ఈ స్కీమ్ లో ఆలయానికి నిధులు ఏర్పాటు చేయడం జరుగుతుందని దేవాదాయ ధర్మాదాయ శాఖ నుండి జీవో రావడంతో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ను మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు లైన్ డాక్టర్ నక్క సత్యనారాయణ, మాజీ ప్రాథమిక వ్యవసాయ సంఘం అధ్యక్షులు బొడ్డు సత్తిరాజు, ఆలయ అర్చకులు చంద్రమౌళి రాజీవ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఐ లవ్ మైలవరం లోగో ఆవిష్కరించిన వసంత



మైలవరం మార్చి 21 మనం న్యూస్:స్థానిక వై జంక్షన్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఐ లవ్ మైలవరం లోగోను శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ మైలవరం నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి, ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారు అన్నారు. ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ కార్మికులకు చెత్త తరలించే రిక్షాల అందజేత.



మైలవరం మార్చి 21 మనం న్యూస్:స్థానిక వై జంక్షన్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఐ లవ్ మైలవరం లోగోను శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు ఆవిష్కరించిన అనంతరం, పంచాయితీ కార్మికులకు చెత్తను తరలించే రిక్షాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.ద

## ప్రజల ఆశలు ఆశయాలకు కవిత్వం ఊపిరి పోయాలి



భీమవరం మార్చి 21 మనం న్యూస్ :భౌగాళాన్ని భూమిపై నవసిస్తున్న సకల ప్రాణుల జీవితాల్ని స్వర్గ తుల్యం చేయడమే కవిత్వం యొక్క ఆశయమని ఆంధ్ర విశ్వ విద్యాలయం, ఆంగ్ల విభాగం సహాయ ఆచార్యులు డా. ఎన్ రవి విన్సెంట్ తెలిపారు. స్థానిక ఆర్.ఆర్. డి.ఎస్ డిగ్రీ కళాశాల తెలుగు, ఆంగ్ల విభాగం సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ కవిత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ వి. కె. జె ప్రసూన మాట్లాడుతూ జాతీయోద్యమ పోరాట కాలంలో చిలకమర్తి, గరిమెళ్ళ వంటి జాతీయ భావాలున్న కవుల పద్యాలు సామాన్య ప్రజల్ని సైతం చైతన్య వంతుల్ని చేసిందని తెలిపారు. కె.జి.ఆర్.ఎల్ కళాశాల ఆంగ్ల విభాగాది పతి డా. ఇమ్మానుయల్ మాట్లాడుతూ కవిత్వం ప్రజల జీవితాలకు అర్థం, పరమార్థం భోదిస్తుందన్నారు. కళాశాల విభాగాధి పతులు డా. కాకుమాని శ్రీనివాస రావు , డా. జి.కిరణ్ బాబు, ఐ.క్యు. ఎ.సి కో ఆర్డినేటర్ డా. పి.అరవింద్ స్వామి, జి. ఉమా మహేశ్వరి, సి.హెచ్ సత్యనారాయణ, ఎల్. నరసింహ రావు, పి. అమూల్య రావు తదితరులు పాల్గొన్నారు. కవిత్వం పోటీలలో విజేత యు.గీతకు బహుమతి అందజేశారు. అలాగే ముఖ్య అతిథి డాక్టర్ రవి విన్సెంట్ ను కళాశాల ప్రిన్సిపల్ సన్మానించారు.

## చిన్న జగ్గంపేటలో యదేచ్ఛగా నాటు సారా అమ్మకాలు పట్టించుకోని ఎక్సైజ్. పోలీసులు





గొల్లప్రోలు మనం న్యూస్. గొల్లప్రోలు మండలం తాటిపర్తి వన్నెపూడి కొడవలి దుర్గాడ ఏ విజయనగరం మల్లవరం గొల్లప్రోలు పట్టణ గ్రామీణ ప్రాంతాలలో నాటు సారావిక్రయాలు జోరు అందుకున్నాయని పలువురు స్థానికులు ఆరోపిస్తున్నారు ప్రభుత్వం మద్యం షాపుల్లో మద్యం ధరలు ఎమ్మార్పీ కన్నా అధిక విక్రయాలకు పాల్పడుతున్నారన్న ఆరోపణలపై మందుబాబులు నాటు సారా కొనుగోళ్లకు ప్రాధాన్యత కల్పిస్తున్నారని మద్యం ప్రియుల నుండి వినిపిస్తున్న మాట. గొల్లప్రోలు మండలం చందుర్తి చిన్న జగ్గంపేట నాటు సారా అమ్మకాలకు కేంద్రంగా మారడంతో ప్రాంతాల నుండి మద్యంప్రియులుచిన్నజగ్గంపేట చందుర్తి గ్రామాలలో50రూపాయలకుపుట్టుగా నాటుసారా సేవించిచిందులువేస్తున్నారు కొడవలి మారుమూల ప్రాంతంతో కొడవలి శివారు ప్రాంతాలలో నాటు సారా బట్టీలు పుట్టగొడుగుల్లా పుట్టుకు వచ్చాయి ఏ విజయనగరం దళితవాడ లో నాటు సారావిక్రయాలు ఏరులై పారుతున్నాయిఅక్రమనాటుసారా విక్రయాలను నిరోధించాల్సిన ఎక్సైజ్ పోలీసు వారునిద్రావస్థలో జోగుతున్నార న్న ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి నాటు సారా వ్యాపారులుమద్యం సిండికేట్ వ్యాపారులఅండదండలతోనే అక్రమనాటుసారావిక్రయాలు కొనసాగు తున్నట్లు సమాచారం చిన్న జగ్గంపేటలో కోడి మాంసం దుకాణంలో యదేచ్ఛగా నాటు సారా అమ్మకాలు సాగిస్తుంటే పిఠాపురం ఎక్సైజ్ పోలీస్ కానీ గొల్లప్రోలు పోలీస్ గాని నాటు సారావిక్రయాలపై కన్నెత్తి చూసినవారు కరువయ్యారని స్థానిక ప్రజల నుండి విమర్శలు వినిపిస్తున్నాయి...

## ముగిసిన ఫ్యాకల్టీ అప్డేషన్ ప్రోగ్రాం.





మైలవరం మార్చి 21 మనం న్యూస్:"సైబర్ సెక్యూరిటీ ఇన్ ఫైనాన్సియల్ సర్వీసెస్" అనే అంశం మీద జవహర్ లాల్ టెక్నలాజికల్ యూనివర్సిటీ, కాకినాడ (జేఎన్టీయూకె) మరియు యల్.బి.ర్.సి.ఈ కళాశాల ఆధ్వర్యంలో ఈసా ఫేస్ – త్రి స్పాన్సు స్పాన్సర్డ్ ప్రాజెక్ట్ ద్వారా 5 రోజుల పాటు నిర్వహిస్తున్న ఫ్యాకల్టీ అప్డేషన్ ప్రోగ్రాం దిగ్విజయంగా ముగించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కె వి రమణ, రెక్టార్ జేఎన్టీయూకె, కాకినాడ మరియు ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్ ముఖ్య అతిధి గా విచ్చేసారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, కె వి రమణ మాట్లాడుతూ ఈ సాంకేతిక అంశం అత్యున్నత ప్రమాణాలతో కూడిన ప్రాజెక్ట్ అని తెలియజేసారు. ఐఐటి ల తర్వాత మన తెలుగు రాష్ట్రాల్లో జేఎన్టీయూకె, కాకినాడకు ఈ ప్రాజెక్ట్ రావడం మనకు ఎంతో గర్వకారణం అని తెలియజేసారు. ఇది 5 సంవత్సరాల ప్రాజెక్ట్ ఎల్ బి ఆర్ సి కళాశాలతో కలిసి ఈ ఫ్యాకల్టీ ఉపదేశం ప్రోగ్రాం నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని తెలియజేసారు. ఇలాంటి ప్రోగ్రామ్స్ అధ్యాపకులకు వారి కెరీర్ లో ఎంతో ప్రయోజనం అని తెలియజేసారు. ఇంకా రాబోయే నాలుగేళ్లలో మరిన్ని ప్రోగ్రామ్స్ చెయ్యడం జరుగుతుందని, కావున అధ్యాపకులందరూ తప్పకుండా పాల్గొనాలని తెలిపారు. ప్రిన్సిపాల్ కె అప్పా రావు మాట్లాడుతూ జేఎన్టీయూకె, కాకినాడ తో సంయుక్తన్గా నిర్వహించే ఈ ప్రోగ్రాం కు హోస్ట్ గా మా కళాశాలను ఎంచుకున్నందుకు ఎంతో ఆనందముగా వుంది తెలియజేసాగారు. వక్త రామ్ కుమార్, ప్రాజెక్ట్ మేనేజర్, అదితి సాఫ్ట్వేర్ హైదరాబాద్ మాట్లాడుతూ, ఈ ప్రోగ్రాం లో భాగంగా నీ అంశం అయినటువంటి బ్లాక్ చైన్ టెక్నాలజీ ని అధ్యాపకులందరూ చక్కగా అర్ధంచేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ ఫ్యాకల్టీ అప్డేషన్ ప్రోగ్రాం కు వక్తలుగా (ఆన్లైన్) విధానంలో రాజేంద్ర పాముల, అసిస్టెంట్ ప్రొఫెస్సర్ (సి ఎస్ ఈ ) ఐ ఎస్ ఎం ధన్బాద్, .రమేష్ బాబు బాతుల అసోసియేట్ ప్రొఫెస్సర్, ఎం ఎన్ ఐ టి, ఝూర?ండ్ , ఈ సురేష్ బాబు, అసిస్టెంట్ ప్రొఫెస్సర్ గ్రేడ్ – 1, ఎన్ఐటి – వరంగల్, యెన్ విజయరాజ్, ప్రొఫెసర్ అండ్ హెచ్ ఓ డి అఫ్ సిఎస్ ఈ , వెల్టెక్ – చెన్నై. వ్యవహరించారు. అనంతరం ముఖ్య అతిధి కె వి రమణ అధ్యాపకులకు ఫ్యాకల్టీ అప్డేషన్ ప్రోగ్రాం లో పాల్గొన్న వారికి సర్టిఫికెట్ అందజేశారు. ఈ కార్యమానికి ఓ రమా దేవి , ఏఐ %డ% డి ఎస్ విభాగాధిపతి, ఎస్ జయప్రద, సిఎస్ ఈ , ఏఐ %డ% ఎంఎల్ విభాగాధిపతి, ఏ ఆదిశేష రెడ్డి, ఎంబీఏ విభాగాధిపతి, కన్వీనర్లు గా మరియు కె సుధాకర్, కె, వెంకటేష్,ఆర్. చిరంజీవి, వై. క్రాంతి కుమార్, ఓ.నరేష్ , కె రవి కిరణ్ యశస్వి, కో ఆర్డినేటర్లు గా వ్యవహరించారు.

## ఫేక్ సర్టిఫికెట్ తో యానిమేటర్ ఉద్యోగం..!

### –ఏపీఎం పనితీరుపై అనుమానాలు



ANDHRA PRADESH OPEN SCHOOL SOCIETY (APOSS) APRIL - 2013
SSC (APOSS) PUBLIC EXAMINATIONS
MEMORANDUM OF MARKS
25211 Date of Birth 14-02-1978
TELUGU
PASUPULETI PADMA
SATYANARAYANA / GANGA
ZPP G HIGH SCHOOL, TUNI

| SUBJECT | Theory | Practl. | Total | (in Words) | Result |
|---|---|---|---|---|---|
| ENGLISH | 00 | | 00 | ZERO ZERO | F |
| TELUGU | 12 | | 12 | ONE TWO | F |
| MATHEMATICS | 05 | -- | 05 | ZERO FIVE | F |
| SCIENCE & TECHNOLOGY | 07 | -- | 07 | ZERO SEVEN | F |
| SOCIAL STUDIES | 15 | -- | 15 | ONE FIVE | F |
| GRAND TOTAL | | | 39 | THREE NINE | FAIL |

గొల్లప్రోలు మార్చి 21 మనం న్యూస్.సరైన విద్యార్హత లేకుండా ఒక మహిళనును యానిమేటర్ గా నియమించడంపై పలు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఉద్యోగం కోసం మహిళ అందజేసిన సర్టిఫికెట్ పనిచేయదని తెలిసినప్పటికీ సదరు అధికారి తిరస్కరించకపోగా పైగా ఉద్యోగ బాధ్యతలు అప్పగించడంపై స్థానికులు మండిపడుతున్నారు. వివరాల్లోకి వెళితే...గొల్లప్రోలు మండలం చెందుర్తి గ్రామంలో గత ఐదు సంవత్సరాలుగా డ్వాక్రా యానిమేటర్గా పనిచేస్తున్న దళిత మహిళ చీకట్ల కృష్ణకుమారిని తప్పించి ఎటువంటి విద్యార్హత లేని అగ్రవర్ణానికి చెందిన మరో మహిళను నియమించారు. యానిమేటర్ గా ఉద్యోగం పొందాలంటే ప్రభుత్వ నిబంధనల ప్రకారం కనీసం 10వ తరగతి ఉత్తీర్ణత సాధించవలసి ఉంది.కానీ పదవ తరగతి పాస్ కాని ఓపెన్ స్కూల్ సర్టిఫికెట్ సమర్పించిన మహిళకు ఏపీఎం సన్నాసిరావు యానిమేటర్ గా నియమించి ఉద్యోగ బాధ్యతలు అప్పగించడం చర్చనియాంసమైంది. 2013 సంవత్సరంలో ఓపెన్ స్కూల్ ద్వారా పదో తరగతి పరీక్షలు రాసినట్లు అన్ని సబ్జెక్టులు ఫెయిల్ అయినట్లు ఉన్న మెమో సర్టిఫికెట్ జిరాక్స్ స్వీకరించిన ఏపిఎం సదరు మహిళ నియామకాన్ని ధ్రువకరిస్తూ బాధ్యతలు అప్పగించారు.ఓపెన్ స్కూల్ ద్వారా 10వ తరగతి ఫెయిల్ అయిన సర్టిఫికెట్ మెమో ఏ ఉద్యోగానికి పనిచేయదన్న విషయం ఏపీఎం వాదాలో ఉన్న అధికారికి తెలియకపోవడంపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.మెమో సర్టిఫికెట్ నకిలీదని పలువురు ఫిర్యాదు చేసినా ఏపిఎం సదర మహిళకే వత్తాసు పలకడంపై పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఏపీఎం పనితీరుపైన ఓపెన్ స్కూల్ సర్టిఫికెట్ మెమోపైన జిల్లా ఉన్నతాధికారులు విచారణ నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు.

### –ఏపీఎం వివరణ

యానిమేటర్ ఉద్యోగ నియమకంపై ఏపిఎంను వివరణ కోరగా 10వ తరగతి పాస్ లేక ఫెయిల్ సర్టిఫికెట్ సరిపోతుందన్నారు. యానిమేటర్ ఉద్యోగానికి తప్పనిసరిగా 10వ తరగతి పాస్ అవ్వాలనే నిబంధన ఏమీ లేదన్నారు. ఫేక్ సర్టిఫికెట్ అంశాన్ని లేవనెత్తగా తనకు ఎటువంటి సంబంధం లేదని ఉన్నతాధికారులు పరిశీలిస్తారని వివరణ ఇచ్చారు.

## రాంకో సిమెంట్స్ ఆధ్వర్యంలో ధర్మవరప్పాడు తండాలో ఉచిత వైద్య శిబిరం



ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన రాంకో సిమెంట్స్ ప్రెసిడెంట్ ఆశిష్ కుమార్ శ్రీ వాస్తవ




జగ్గయ్యపేట మార్చి 21 మనం న్యూస్రాంకో సిమెంట్స్ ఆధ్వర్యంలో ధర్మవరప్పాడు తండాలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ధర్మపాడు తండా గ్రామపంచాయతీ లో మెగా ఉచిత వైద్య శిబిరం స్థానిక ఎం.పీ.యూ.పీ పాఠశాలలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాంకో సిమెంట్ ప్రెసిడెంట్ ఆశిష్ కుమార్ శ్రీవత్సవ ఉచిత వైద్య శిబిరాన్ని లాంచనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో రామ్ కో సిమెంట్స్ ప్రెసిడెంట్ ఆశిష్ కుమార్ శ్రీవాస్తవ మాట్లాడుతూ ప్రతి ఏడాది రామ్ కో సిమెంట్స్ వారు కార్పొరేట్ సామాజిక బాధ్యత లో భాగంగా స్థానిక గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాల ద్వారా గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్యం అందించడం జరుగుతుంది. అదే విధంగా శుక్రవారంమణిపాల్ హాస్పిటల్, డాక్టర్ అగర్వాల్ కంటి హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. ఇందులో గ్రామ ప్రజలకి జనరల్ కన్సల్టెన్సీ, కార్డియాలజీ, బీపీ, షుగర్, హిమోగ్లోబిన్ టెస్ట్ మరియు మహిళలకు క్యాన్సర్ స్క్రీనింగ్ కి సంబంధించిన రొమ్ము మరియు గర్భస్రావం ముఖ ద్వారా స్క్రీనింగ్, కంటి పరీక్షలు చేయించుకుని ఏర్పాటు చేయడం జరిగిందనీ గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ మెగా ఉచిత వైద్య శిబిరంలో మొత్తం 120 మంది ప్రజలు పాల్గొన్నారు, అందులో 20 మంది మహిళలు క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ చేయడం జరిగింది, 70 మంది కంటి పరీక్షలు చేశారు, 30 మందికి ఏకో టెస్టు చేయడం జరిగింది, అందరికీ సాధారణ పరీక్షలైన బీపీ, షుగర్ పాటు జనరల్ మరియు కార్డియాలజీ కన్సల్టెన్సీ అందించడం జరిగింది మరియు సుమారు రూ 65,000/- విలువ చేసే మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక గ్రామ సర్పంచ్ జి మణి హుస్సేన్ మాట్లాడుతూ రాం కో సిమెంట్స్ వారు ఈ కార్యక్రమాన్ని మా గ్రామంలో ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు తెలుపుతూ మరియు భవిష్యత్ లో మరిన్ని ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేయాలి అని కోరుకున్నారు. ఈ కార్యమంలో రామ్ కో సిమెంట్స్ లిమిటెడ్ ప్రెసిడెంట్ ఆశిష్ కుమార్ శ్రీవాత్సవ, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎస్వీ ఆర్ కె మూర్తి రావు, సీనియర్ జీ.యం (అకౌంట్స్ మరియు అడ్మిన్) ఫరూక్ మహమ్మద్, జిఎం ఓ హెచ్ సి ఎస్ రాజా కేశవ్ ప్రసాద్, సీనియర్ డీజిఎం (మానవ వనరుల విభాగం) ఎం రామకృష్ణ సాయి, ధర్మపాడు తండా గ్రామ సర్పంచ్ జి మణి హుస్సేన్, స్థానిక గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత చలివేంద్రం అభినందనీయం

### –శానిటరీ సిబ్బంది చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ చేసిన ఎం.హెచ్.వో వినూత్న



రాజమహేంద్రవరం, మార్చి 21, మనం న్యూస్ :వేసవి సీజన్లో ప్రజల దాహార్తి తీర్చేందుకు ప్లాస్టిక్ రహిత చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని రాజమండ్రి నగరపాలక సంస్థ ఆరోగ్యాధికారి డాక్టర్ వినూత్న అన్నారు. స్థానిక 22.23 వార్డులో 13వ క్లస్టర్ శానిటరీ సిబ్బంది నిర్వహిస్తున్న చలివేంద్రంలో శుక్రవారం ఎం.హెచ్.ఓ.డాక్టర్ వినూత్న మజ్జిగ పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ వేసవిలో ఇప్పటికే అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని, ఇలాంటి సమయంలో నగరపాలక సంస్థ శానిటరీ అధికారులు ,ఉద్యోగులు, సిబ్బంది చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్పవిషయమని కొనియాడారు. ప్రతిరోజు మజ్జిగ పంపిణీ జరుగుతుందని, సాయంత్రం కూడా చల్లని తాగునీరు అందచేస్తారని డాక్టర్ వినూత్న చెప్పారు. ఈ చలివేంద్రంలో ప్లాస్టిక్ గ్లాసులు ఉండవని తెలిపారు.నగరంలో అనేక చోట్ల చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారని ,ప్లాస్టిక్ రహితంగా చలివేంద్రాలు ఏర్పాటు చేస్తే పర్యావరణాన్ని పరిరక్షించినట్లవుతుందని డాక్టర్ వినూత్న సూచించారు. ఈకార్యక్రమంలో శానిటరీ సూపర్వైజర్ శ్రీనివాస్, శానిటరీ సూపర్వైజర్ 2 కె. రామలింగారెడ్డి, శానిటరీ సూపర్వైజర్ 3 సుధీర్.ప్రసాద్ సిద్ధాంతి,మండవల్లి విష్ణు, యు.మంగరాజు, శానిటరీ సిబ్బంది ఏ దుర్గాప్రసాద్, జి వెంకటరమణ, పి రాజకుమార్, సిహెచ్. కిరణ్ బాబు, ధన అప్పారావు, సత్యనారాయణ, డి శంకర్, ఆర్ రమణ, కె కామరాజు, ఎన్ ప్రసాద్, నాగలక్ష్మి, బి బృందావని,అనుశ్రీ, వెంకటలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ భద్రతా వారోత్సవాలు



రావులపాలెం మార్చి 21 మనం న్యూస్. పరిశ్రమలో విధులు నిర్వహిస్తున్న కార్మికులు వ్యక్తిగత క్రమ శిక్షణ భద్రతా చర్యలు పాటించాలన్నారు. మండల పరిధి ఈతకోట ఎ న్ ఏ సి ఎల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ కంపెనీలో శుక్రవారం ప్లాంట్ హెడ్ బి పార్వతి కుమార్ అధ్యక్షతన జరిగిన 54 వ జాతీయ భద్రతా వారోత్సవాలు ముగింపు కార్యక్రమంలో పరిశ్రమల శాఖ డిప్యూటీ చీఫ్ ఇనస్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ డి రాధాకృష్ణ, చీఫ్ ఇనస్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ వి మురళీకృష్ణ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ పరిశ్రమలో విధులు నిర్వహిస్తున్న ప్రతీ కార్మికుడు వ్యక్తిగత భద్రత తో పాటు క్రమ శిక్షణా చర్యలు పాటించాలన్నారు. ఎన్ఎ సిఎల్ 11.5 మిలియన్ సేఫ్టీ మాన్ హౌర్స్ సాధించారని పేర్కొన్నారు. అలాగే భద్రత అనేది ఇంటి నుండి మొదలు కావాలని ప్రమాదరహిత ఫ్యాక్టరీలలో ఎన్ ఎ సిఎల్ ఫ్యాక్టరీ ఒకటిగా నిలవడం సమిష్టి కృషికి నిదర్శనమని అభినందించారు. వికసిత్ భారత్ కోసం అందరం తప్పని సరిగా భద్రత,ఆరోగ్యం పాటించాలన్నారు. అనంతరం భద్రతా పై క్విజ్, వ్యాసరచన, స్లొగన్స్, సేఫ్టీ పోస్టర్స్, ఫైర్ డ్రిల్ పోటీలలో గెలుపొందిన కార్మికులకు, ఈతకోట, గంటి, పలివెల స్కూల్ విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈకార్యక్రమంలో హెచ్ పిడి హెడ్ ఎమ్ తాతారావు, జెవిఎస్ ప్రకాశరావు, సేఫ్టీ ఆఫీసర్ పి కోటేశ్వరరావు, మెటీరియల్ హెడ్ ఎస్.శ్రీనివాస రాజు, అన్ని విభాగాల హెచ్ఓడి లు, పాఠశాల ఉపాధ్యాయులు, అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

మనం

శనివారం 22 - 03 - 2025

# గ్రామపంచాయతీ కార్యదర్శులకు పని భారం తగ్గించండి

**జిల్లా పంచాయతీ అధికారికి వినతి.**

ఆలమూరు మార్చి 21 మనం న్యూస్. గ్రామ పంచాయతీ కార్యదర్శులకు రోజురోజుకు పని భారం పెరుగుతుందని, దీంతో మానసిక ఒత్తిడి లకు గురవుతూ తీవ్ర అనారోగ్య సమస్యలు తెచ్చుకోవాల్సి వస్తుందని పంచాయతీ కార్యదర్శిల సంఘ నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు శుక్రవారం తూర్పుగోదావరి జిల్లా పంచాయతీ అధికారిణి శాంతామణిని కలిసి వినతిపత్రం ఇచ్చారు. మునుపెన్నడూ లేని విధంగా సర్వేలతో పాటు పదుల సంఖ్యలో పనులు అప్పగించడంతో వాటిని నిర్వహణ కష్టసాధ్యమవుతుందని వివరించారు. ఇప్పటికే ఈ మానసిక ఒత్తిడిని తట్టుకోలేక అనారోగ్యంతో మరణించిన సంఘటనలు కూడా ఉన్నాయని వీటన్నిటిలో దృష్టిలో ఉంచుకుని మా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పని భారం తగ్గించాలని వారు కోరారు. ఇదే విషయంపై గురువారం రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ దృష్టికి రాష్ట్ర గ్రామ పంచాయతీ కార్యదర్శుల సంఘ నాయకులు తీసుకెళ్లారని విన్నవించుకున్నారు. సెలవు రోజుల్లో కూడా క్షణం తీరిక లేకుండా ఈ పనులు చేయడం చాలా కష్టంగా ఉందన్నారు.గ్రామపంచాయతీ రెగ్యులర్ గా నిర్వహించవలసిన ఇంటి పన్నులు, కుళాయి పన్నులు, లైసెన్స్ ఫీజులు, లీజులు, వేలంపాటలు



ఇతర పన్నుల వసూళ్లు వంటివి చేపట్టవలసి ఉందన్నారు. అలాగే గ్రామ పంచాయతీ ద్వారా పారిశుధ్య నిర్వహణ, తాగునీరు, వీధిలైట్లు వంటి సౌకర్యాలు కల్పించాల్సి ఉందన్నారు. జనన, మరణ ధృవపత్రాలతో పాటు అనేక సర్టిఫికెట్లు జారీ చేయడం, రికార్డులు నిర్వహించడం, అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఇవికాకుండా ప్రస్తుతం ప్రభుత్వం ద్వారా సుమారు 15 రకాల సర్వేలు యాప్ ల ద్వారా చేయడం చాలా భారంగా మారిందన్నారు. మిస్సింగ్ సిటిజన్ సర్వే, మిస్సింగ్ ఎంప్లాయిస్ సర్వే, పి 4 సర్వే, హౌస్ హోల్డ్ జియో ట్యాకింగ్ సర్వే, వర్క్ ఫర్ హెూం సర్వే, పిఎసిఎస్ సర్వే, చైల్డ్ ఆధార్ సర్వే, విలేజ్ ప్రొఫైల్ సర్వే వంటి ఎన్నో ఆన్లైన్లో ఇంటింటికి వెళ్లి సర్వే చేయడం కష్ట సాధ్యంగా ఉన్నందున ఈ సమస్యని దృష్టిలో ఉంచుకుని తమకు పని భారం తగ్గించాలని వారు డిపివో శాంతామణి ని కోరుతూ వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం డివిజనల్ పంచాయతీ కార్యదర్శుల సంఘ అధ్యక్ష, కార్యదర్శులు టంకాల శ్రీనివాస్, మేకా ప్రసాద్, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి జి. వెంకట్రావు, సీనియర్ కార్యదర్శులు రూప్ చంద్, వి. శ్రీనివాసరావు, శ్రీరామమూర్తి, కొవ్వూరు డివిజన్ కు చెందిన కార్యదర్శులు షేక్ కసీమ్ సాహెబ్, మహమ్మద్ జానీ తదితరులు పాల్గొన్నారు.



# విధ్వంసానికే ప్రాధాన్యత

- ఎన్టీఆర్ జిల్లా వైకాపా అధికార ప్రతినిధి పొదిలి చంటిబాబు
- మధురవాడ స్టేడియం పేరు మార్పు తగదు

విజయవాడ మార్చి 21 (మనం ప్రతినిధి) విశాఖ పట్నం మధురవాడ డాక్టర్ వైఎస్ఆర్ స్టేడియానికి ఉన్న దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి పేరును తొలగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఎన్టీఆర్ జిల్లా వైకాపా అధికార ప్రతినిధిపొదిలి చంటిబాబు పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ గా ఉన్నా ఏపీని హైదారాబాద్ తరువాత అంతే వేగంగా అభివృద్ధి చేసిన ఘనత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ది , అటువంటి నాయకుడు పేరును తీసివేయడం దుర్మార్గమైన ఆలోచన అని దివంగతులైన నాయకులు పేర్లు వారి విగ్రహాలు పెట్టడం ఒక్క మన రాష్ట్రంలోనే కాదు ప్రపంచ వ్యాపితంగా ఉన్న సాంప్రదాయంగా వస్తుంది. కేంద్ర ప్రభుత్వం విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రయివేటు పరం చేయడానికి రంగం సిద్ధం చేస్తున్న తరుణంలో ప్రజల దృష్టిని మర్లచడానికి పేరు తొలగించడానికి పూనుకున్నారని చంటిబాబు ఆరోపించారు.గతంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాదయాత్రలో నిమ్మకూరులో ప్రకటించిన విధంగా కృష్ణా జిల్లా లో సగం బాగానికి ఎన్టీయార్ జిల్లాగా నామకరణము చేశారు అని గుర్తు చేశారు. దివంగతులైన నాయకులు మీద గత ఐదేళ్ల వైఎస్ఆర్ ప్రభుత్వం హయాంలో ఎక్కడా జరగలేదని. టిడిపి గత ఐదేళ్ల కాలంలో విజయవాడ కంట్రోల్ రూమ్ దగ్గరలో వైఎస్ఆర్ విగ్రహాన్ని అర్ధరాత్రి తొలగించారని యిటువంటి చర్యలు మానుకోవాలని ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న దివంగత నేత రాజశేఖరరెడ్డి ప్రజలనుండి దూరం చేయలేరని ఆయన వెల్లడించారు.

# చెయ్యేరు గ్రామం లో ఉచిత మెగా వైద్య శిబిరం

కాట్రేనికోన మార్చి 21 మనం న్యూస్ ఆపద్భాంధవన్ ఫౌండేషన్ ఆద్వర్యంలో సాయి విశ్వాస్ హాస్పిటల్ సౌజన్యంతో చెయ్యేరు గ్రామపంచాయతీ ప్రథమ పౌరుడు(సర్పంచ్)చెల్లి సురేష్ అధ్యక్షతనముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం చెయ్యేరు గ్రామపంచాయతీ ఆవరణలో మెగా ఉచిత వైద్య శిభిరంను శుక్రవారం నిర్వహించడం జరిగింది ఈ వైద్య శిబిరము నందు గుండె స్కానింగ్ (2డి ఇకో), ఇ.సి.జి, మరియు, బి పి, రక్త పరిక్షలు ఉచితంగా చేసి అవసరమైన వారికి మందులు ఉచితంగా పంపిణీ చేశారు

**హరీష్ విప్పర్తి, మేనేజింగ్ డైరెక్టర్**

**జనిపెల్ల శ్రీధర్, ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్.**

**డా గంధం విశ్వనాథ్ జనరల్ ల్యాప్టోస్కోపిక్ సర్జన్**

**ఆవైద్య నిపుణులు**

**డా సురేష్ రెడ్డి కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్ మరియు కిడ్నీ వ్యాధి నిపుణులు**

**డా డా.కె.ఎస్.హిమాని కన్సల్టెంట్ గైనకాలజిస్ట్, ఇన్ ఫెర్టిలిటి స్పెషలిస్ట్**

**డా అసద్ అనెస్తీటిస్ట్ మరియు క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్.**

**లు ప్రజలకు సేవలు అందించారు**



ఈ వైద్య శిబిరానికి సుమారుగా 500 ప్రజలు విచ్చేసి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారని చెయ్యేరు గ్రామపంచాయతీ ప్రథమ పౌరుడు(సర్పంచ్)చెల్లి సురేష్ మీడియా ముఖంగావెల్లడించారు.. కార్యక్రమం లో కూటమి నాయకులు పాల్గొన్నారు

# దాతలు సహకరించాలి






**-కమిషనర్ కేతన్ గార్గ్**

రాజమహేంద్రవరం, మార్చి 21, మనం న్యూస్ :ప్రభుత్వ, దాతలు, ప్రజల భాగస్వామ్యంతో చేపట్టే కార్యక్రమాలకు దాతలు తమ వంతు సహకరించాలని కమిషనర్ కేతన్ గార్గ్ పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఆదేశముల మేరకు ది.21-03-2025 తేదిన నగరంలో 1,2,50 వార్డులు లాలాచెరువుకు సంబంధించి లాలాచెరువు ఎన్.టి.ఆర్. విగ్రహం వద్ద 25,26,27,28,29 వార్డు మున్సిపల్ స్టేడియంలో ఉదయం నిర్వహించారు. అలాగే మధ్యాహ్నం జాంపేట చేపల మార్కెట్ వద్ద 24,30,32,33 వార్డులలో నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర-2047 దిశగా రాష్ట్రంలో ఉన్న 20% అత్యంత నిరుపేదల అభ్యున్నతికి "ప్రభుత్వ, దాతలు, ప్రజల భాగస్వామ్యంతో" తో ఆర్థికంగా ఉన్న 10% అధిక సంపన్నుల లేదా తెలుగు ప్రవాసులు వ్యక్తుల సహకారముతో పేదరికం లేని సమాజాన్ని సాధించడానికి పి4 విధానానికి శ్రీకారం చుట్టడమైనదన్నారు. పి4 విధానము అమలులో భాగంగా ది.08-03-2025 నుండి 20-03-2025 వ తేది వరకు ఇంటింటికి సర్వే నిర్వహించి 20% నిరుపేదల సమాచారాన్ని వార్డుల వారీగా సేకరించి ది.21-03-2025 నగరపాలక సంస్థ పరిధిలోని 13 వార్డులకు సంబంధించి లాలాచెరువు, మున్సిపల్ స్టేడియం మరియు జాంపేట ప్రాంతాల యందు వార్డు సభలు నిర్వహించి సదరు వివరములు ప్రదర్శించడమైనది. మున్సిపల్ స్టేడియం వద్ద జరిగిన వార్డు సభకు కమిషనర్ కేతన్ గార్గ్ ముఖ్య అతిధిగా పాల్గొని విలువైన సందేశాన్ని అందించారు. సదరు వార్డు సభలలో నగరపాలక సంస్థ అదనపు కమిషనరు పి వి రామలింగేశ్వర్, సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎం.సిహెచ్. కోటేశ్వరరావు, సిటి ప్లానరు జి.కోటయ్య, డిప్యూటి కమిషనరు ఎస్.వెంకట రమణ, సెక్రటరీ శైలజవల్లి, ఇతర అధికారులు, సంబంధిత వార్డు ప్రతినిధులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## జమాఅతె ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో మంచినీటి చలివేంద్రం

**మజ్జిగ పంపిణి చేసిన ప్రముఖులు**





హనుమాన్ జంక్షన్ : మార్చి 21 మనం న్యూస్ మండుటెండల్లో ఎండవేడిమికి తట్టుకోలేక అల్లాడుతున్న రహదారిపై వెళ్ళేవారికి తమ సేవలదించాలని హనుమాన్ జంక్షన్ లో జమాఅతె ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మంచినీటి చలివెంద్రాన్ని శుక్రవారం మధ్యాహ్నం పలువురు పుర ప్రముఖులు ప్రారంభించారు. హనుమాన్ జంక్షన్ లో గత 8 సంవత్సరాలుగా జమాఅతె ఇస్లామీ హింద్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం వేసవిలో మంచినీటి చలివేంద్రం ఏర్పాటు చేస్తున్నామని జమాఅతె ఇస్లామీ హింద్ అధ్యక్షులు షేక్ నజీర్ తెలిపారు, ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ గన్నవరం నియోజకవర్గ సమన్వయకర్త చలమలశెట్టి రమేష్ బాబు, జడ్ పి.టి.సి, మాజీ సభ్యులు సుంకర సుభాష్ చంద్రబోస్,రైతు నాయకులు లయన్ నండూరి సత్య వెంకటేశ్వర శర్మ, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్ర కన్వీనర్ మారుబోయిన కోటేశ్వరరావు, లయన్స్ క్లబ్ ఆఫ్ హనుమాన్ జంక్షన్ గ్లోబల్ ప్రెసిడెంట్, లయన్ తాడి రంగారావు, మదీనా మొబైల్ ఎలక్ట్రానిక్స్ షోరూం అధినేత అబ్దుల్ ఖలీల్, జమాఅతె రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి కరీముద్దీన్, మజీద్ ఇమామ్ హాపీజ్ అబోనాసర్, జిల్లా బాధ్యులు షేక్ ఆదాం షామ్, అబ్దుల్ అలీమ్, సత్తారు, మహాసేన సాధిక్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## ఇంకుడు గుంటలవల్ల భూగర్భ జలాలు పెరుగును



తాళ్లపూడి, 21 మార్చి (మనం న్యూస్ )ఇంటి పెరట్లో ఇంకుడు గుంటలు (స్నోప్ ఫిట్స్) ఏర్పాటు చేయటం వల్ల భూగర్భ జలాల పెంపుదల తో పాటు పరిసరాలు శుభ్రంగా వుంటాయని ఎన్.ఆర్.జి.ఎస్ ఏ.పీ.వో సి.ఎచ్. రమా దేవి పేర్కొన్నారు. తాళ్లపూడి మండలం లో పలు చోట్ల వీటి నిర్మాణాలు జరుగుతున్నాయని, మండలానికి కేటాయించిన 63 ఇంకుడు గుంటలు నిర్మించడం లో ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యాలను చేరుకుంటున్నామని ఆమె అన్నారు. మండలం లో పైడిమెట్ట లో నిర్మిస్తున్న ఒక ఇంకుడు గుంట ను ఆమె పరిశీలించారు. ఇంటి వద్ద డ్రైన్ సౌకర్యం లేని వారు ఇంకుడు గుంట కొరకు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. దీనికి ప్రభుత్వం ఆరు వేల రూపాయల నిధులు కూడా అంద చేస్తుందని అన్నారు. మండలం లోని రెండు చోట్ల రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్టక్చర్స్ నిర్మాణం జరుగు తొందని అన్నారు. ఎన్.ఆర్.జి.ఎస్ ద్వారా రైతాంగం కోసం పలు హార్వెస్టింగ్ పథకాలు కొనసాగుతున్నాయని ఆమె తెలిపారు.

## జనసేన పార్టీ లో చేరిన ప్రక్కిలంక ఉప సర్పంచ్



తాళ్లపూడి, 21 మార్చి (మనం న్యూస్ )తాళ్లపూడి మండలం ప్రక్కిలంక గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ విత్తం నాని జనసేన పార్టీ లోకి చేరారు. కొవ్వూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి టి.వి రామారావు, జనసేన జిల్లా కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు అద్వర్యం లో విత్తం నానికి పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. సామాజిక వర్గ పరంగా, పార్టీ పరంగా మరి కొంతమంది ని పార్టీ లోకి తీసుకు వస్తానని, ఇకపై పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటానని నాని పేర్కొన్నారు. టివి రామారావు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి యువత ను ముందుకు తీసుకు వేలతానని అన్నారు. వీరి వెంట తాళ్లపూడి మండలానికి చెందిన నాయకులు కొలిశెట్టి అబ్బులు, సిద్ధ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి పిల్లలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణి



తాళ్లపూడి, 21 మార్చి (మనం న్యూస్ )తాళ్లపూడి మండలం లో అంగన్వాడీ, పాఠశాలల్లో విద్యార్థులకు వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేయిస్తున్నట్లు తాళ్లపూడి మండల ఇంచార్జి తహశీల్దార్ మోహన భారతి పేర్కొన్నారు. వేసవి ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉంటాయన్న వాతావరణ శాఖ సూచనలు నేపధ్యం లో ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలం లో అన్ని గ్రామాల్లో చలి వేంద్రాలు ఏర్పాటు, పాటశాల విద్యార్థులకు ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్ల, పంపిణీ చేపట్టామని ఆమె తెలిపారు. ఈ మేరకు ప్రక్కిలంక అంగన్వాడీ కేంద్రం వద్ద జరిగిన కార్యక్రమం లో తాళ్లపూడి పి.ఎచ్.సి డా.హారిక గుప్తా, అంగన్వాడీ సూపరు వైజర్ భాగ్య కుమారి, టీచర్ ఉమ, ఎం.ఎల్.ఎచ్.పి సుధారాణి, ఆశా వర్కర్ పుష్ప, సచివాలయ సర్వేయర్ సిబ్బంది పాల్గొన్నారు.

## కర్లపాటి ట్రస్ట్ ఆధ్వర్యంలో పిల్లలకు పౌష్టికాహారం పంపిణీ



జగ్గయ్యపేట మార్చి 21 మనం న్యూస్ కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చిన్నారులకు నిరుపేద మహిళలకు పౌష్టికాహారాన్ని అందించారు. ఆ సంస్థ వ్యవస్థాపక ఛైర్మెన్ కర్లపాటి కృష్ణమూర్తి పుణ్య తిధి ని పురస్కరించుకొని రక్తహీనతతో బాధపడుతున్న చిన్నారులకు, నిరు పేద మహిళలకు పౌష్టికాహారాన్ని అందజేయడం జరిగిందని ఆ సంస్థ వ్యవస్థాపకులు సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం ట్రస్ట్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కర్లపాటి మాట్లాడుతూ ఆరు వేల రూపాయల విలువైన సామాగ్రిని అందచేశామని తెలిపారు . కాగా ఈ కార్యక్రమంలో , శ్రేయస్సు సిబ్బంది రాజశేఖర్, లక్ష్మీ తిరుపతమ్మ , ట్రస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

## వైష్ణవీ స్టూడియో అధినేత చక్రపాణి విజయ్ కుమార్ జన్మదిన వేడుకలు





హనుమాన్ జంక్షన్ : మార్చి 21 మనం న్యూస్ హనుమాన్ జంక్షన్ ఫోటో గ్రాఫర్స్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చక్రపాణి విజయ్ కుమార్ జన్మదిన వేడుకలు శుక్రవారం సాయంత్రం హనుమాన్ జంక్షన్ లో ఘనంగా నిర్వహించారు, పలువురు ఫోటో గ్రాపర్లు, జర్నలిస్టులు ఆయనకు పుష్పగుచ్చాలు అందించి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ లయన్స్ క్లబ్ ఆఫ్ హనుమాన్ జంక్షన్ గ్లోబల్ ప్రెసిడెంట్ తాడి రంగారావు, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ కళ్ళేపల్లి నారాయణారావు, సీనియర్ ఫోటో గ్రాపర్స్ అంబళ్ల వెంకట రంగారావు, మోగంటి వెంకటేశ్వరరావు, ఘంటా శ్రీనివాస్, వేల్పూరి రంగబాబు,కర్ణికోట చిన్ని, వల్లభనేని ప్రభాకరరావు, కొప్పుల మహేష్, కోలపల్లి మల్లేశ్వరరావు, వీర్ల జోజిబాబు ,ఉప్పు హీల్స్ బాబు, దాసరి కళ్యాణ్ , డీకొండ బాబూజీ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీఓ చేతులు మీదుగా మెటీరియల్స్ పంపిణి



కాట్రేనికోన మార్చి 21 మనం న్యూస్ మండల మహిళా సమాఖ్య కాట్రేనికోన కార్యాలయం నందు ఆదివారం జరగబోవు ఉల్లాస్ అభ్యసకుల ఎగ్జాం ప్రశ్న పత్రాలు, మెటీరియల్స్ మండలంలో ఉన్న 50 సెంటర్స్ సిబ్బందికి ఎంపిడిఓ ఎస్ వెంకట చలం చేతులు మీదుగా వి.ఓ.ఏ.లకు శుక్రవారం అందజేయడం జరిగిందని ఏపీఎం వేద రాజు శ్రీనివాసరాజు, తెలిపారు కార్యక్రమం లో అకౌంటెంట్ నాగార్జున, సంధ్య, మరియు 69 మంది వి.ఓ.ఏ.లు పాల్గొన్నారు.

## సైకిల్ స్టాండ్ ప్రారంభించిన ఎం ఈ ఓ



కాట్రేనికోన మార్చి 21 మనం న్యూస్ ఎంపి యూ పి ఎస్ వేట్లపాలెం నందు విద్యార్థులకు నూతనంగా నిర్మించిన సైకిల్ స్టాండ్ ప్రారంభోత్సవ కార్యక్రమము శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమం నకు ఎం ఈ ఓ వెంకట రమణ ముఖ్యఅతిథిగా విచ్చేసి పాఠశాల హెచ్ ఎం, సిబ్బంది గ్రామపెద్దలు, విద్యార్థులు, ఎస్ ఎం సి సభ్యులు సమక్షములో సైకిల్ స్టాండ్ ను ఎం ఈ ఓ మరియు దాతల చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం సైకిల్ స్టాండ్ నిర్మించిన కుచ్చర్ల పాటి వెంకట రామరాజు మరియు నిమ్మకాయల రాజా లను అందరి సమక్షములో దాతలను సన్మానించి, అభినందించుట జరిగింది తదనంతరం గ్రామ పెద్దలు,ఎస్ ఎం సి సభ్యులు, హెచ్ ఎం సిబ్బంది కలిసి మండల విద్యాశాఖాధికారి వారిని సన్మానించుట జరిగినది.. కార్యక్రమం లో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## వర్గీకరణ కు వ్యతిరేకంగా రిలే నిరాహార దీక్షలు..



కాట్రేనికోన మార్చి 21 మనం న్యూస్ ఎస్. సి. వర్గీకరణ విషయం లో ప్రభుత్వం వ్యవహరిస్తున్న ద్వంద్వ వైఖరి నిరసిస్తూ మండలంలో శుక్రవారం నుండి మాల మహానాడు నాయకులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు, ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వర్గీకరణ విషయంలో ప్రభుత్వ వెనక్కి తగ్గకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు, రాజ్యాంగానికి వ్యతిరేకంగా చేస్తున్న వర్గీకరణ చెల్లదని గతంలో సుప్రీంకోర్టు అనేకసార్లు చెప్పినప్పటికీ కేవలం ఓట్ల రాజకీయం కోసం పార్టీ లు పబ్బం గడుపుకోవడానికి వర్గీకరణ అనే అంశాన్ని తెరపైకి తెస్తున్నారని విమర్శించారు. ఈ దీక్షల్లో నల్లా. నరసింహమూర్తి, ఇసుకపట్ల. రాంబాబు, వడ్డి. శ్యామ్ ప్రసాద్, అయితాబత్తుల. శ్రీనుబాబు,గెల్లా. రాజేంద్ర, వాకపల్లి. భీమరావు, బడుగు. భీమేష్,వడ్డి. అంబేద్కర్, నందిక. క్రాంతి కుమార్, అయితాబత్తుల. బాబ్జి, బండి. మరిడెశ్,పోలిశెట్టి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు . నాయకులు సంఘీ బావం వర్గీకరణ వ్యతిరేకంగా దీక్షగా చేస్తున్న కాట్రేనికోనలో వున్నా మాల మహానాడు నాయకులకు మద్దతు తెలిపిన డాక్టర్ బి ఆర్ అంబెడ్కర్ కోనసీమ జిల్లా మాల మహానాడు నాయకులు,పెయ్యల పరుశరాముడు,నాతి శ్రీనివాసరావు,జల్లి శ్రీను,సాపే రమేష్, కుంచే బాబులు, దేవిడ్ అంబెడ్కర్,బొంతు శ్రీనివాస్ తదితరులు..

## పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ.**



యు.కొత్తపల్లి మార్చి 21 (మనం న్యూస్) గత వైసిపి ప్రభుత్వంలో ఇళ్ల పట్టాలు కోసం సేకరించిన భూమిలో కొంతమంది వ్యక్తులు అన్యాక్రతగా కొంత భూమిని దోపిడీ చేసి పంటలు పండిస్తున్నారని'వెంటనే పేదల కోసం సేకరించిన భూమిని నిరుపేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ రాష్ట్ర ప్రభుత్వాన్నికి డిమాండ్ చేశారు.శుక్రవారం కొమరగిరి గ్రామంలో పంట పండిస్తున్న భూమిలోకి వెళ్లి సిపిఐ ఆధ్వర్యంలో నిరుపేదలతో కలిసి భూమిలో జండా పాతారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ కొమరగిరి పంచాయతీ పరిధిలో గత ప్రభుత్వం 72 ఎకరాల్లో భూమిని సేకరించి పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు కొనుగోలు చేశారు.అయితే కొంతమంది వ్యక్తులు కొన్ని ఎకరాల్లో యధావిధిగా పంటలు సాగిస్తుండడంతో గత కొంతకాలంగా పిఠాపురం నియోజకవర్గ సిపిఐ పార్టీ ఉద్యమాలు సాగిస్తుంది.ఈ తరుణంలోనే నిరుపేదల పక్షాన నిలబడేందుకు కొమరగిరి రావడం జరిగిందని తెలిపారు.నిరుపేదలకి మూడు సెంట్లు భూమిని కల్పించి ఇల్లు నిర్మించుకునేందుకు ఐదు లక్షల రూపాయలు ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పిఠాపురం నియోజకవర్గం ఎమ్మెల్యే,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని పేర్కుంటున్న తరుణంలో నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చే విధంగా కూడా సహకరించాలని ఆయన కోరారు.అనంతరం 1500 మంది విన్నత పత్రాలను కొత్తపల్లి డిప్యూటీ తాసిల్దార్ కు ఆయన అందించారు.కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డేగ ప్రభాకర్,జిల్లా కార్యదర్శి కే బోద కొండలు,నియోజకవర్గ కార్యదర్శిలు రామకృష్ణ, కే అప్పలరాజు తదితరు నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## మూడు రోజులు విజ్ఞాన విహార యాత్ర ప్రారంభం




అమలాపురం మార్చి 21 : మనం ప్రతినిధి డాక్టర్ బి.ఆర్. అంబే ద్కర్ కోనసీమ జిల్లా పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో మూడు రోజుల విద్యా విజ్ఞాన అధ్యయన విహార యాత్ర బస్సులను స్థానిక కలెక్టరేట్ నందు శుక్రవా రం జిల్లా రెవెన్యూ అధికారి బి ఎల్ ఎన్ రాజకుమారి జెండా ఊపి విజ్ఞాన యాత్రను ప్రారంభిం చారు. ఈ విహారయాత్ర ఈనెల 21 నుండి 23వ తేదీ వరకు 131 మంది 8 ,9 తరగ తుల విద్యార్థులు, 20 మంది ఉపాధ్యాయులతో బయలు దేరిందన్నారు విద్యార్థులకు ప్రాక్టికల్ నాలెడ్జ్ పెంపొందిం చేందుకు ఈ విజ్ఞాన అధ్య యన యాత్రను రూపొం దించారన్నారు. ఈ యాత్రలో భాగంగా విద్యార్థులు తిరు పతి లోని ఐఐటీ తిరుపతి, రీజినల్ సైన్స్ సెంటర్, తిరు పతి జూలాజికల్ గార్డెన్, చంద్రగిరి కోట వంటి ప్రముఖ విద్యా, శాస్త్ర, సాంస్కృతిక ప్రదేశాలను సందర్శించ నున్నారన్నారు. అనంతరం జిల్లాలోని కోరింగ అభయా రణ్యాన్ని పరిశీ లించనున్నా రన్నారు. ఈ విజ్ఞాన యాత్ర విద్యార్థులకు శాస్త్రీయ అవగాహన, ప్రకృతి పరిరక్షణ ప్రాముఖ్యతను టెక్నాలజీ అభివృద్ధి వంటి అంశాలపై సం పూర్ణమైన అవగాహన పెంపొందించేలా రూపొందిం చబడిందన్నారు. ఈనెల 21న ప్రారంభమై న ఈ యాత్ర, ఈనెల 23న విజయవంతంగా కొనసాగాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీఈవో షేక్ సలీం భాష, ఉప విద్యాశాఖ అధికారులు జి సూర్య ప్రకా శం, సుబ్రహ్మణ్యం, ఎంఈ ఓలు జిల్లా సైన్స్ అధికారి జి వి ఎస్ సుబ్రహ్మణ్యం ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎన్టీఆర్ జిల్లా జనసేన అధ్యక్షులు సామినేని ఉదయభాను





విజయవాడ రూరల్ మార్చి 21 మనం న్యూస్ విజయవాడ రూరల్ మండలం పి.నైనవరం గ్రామంలో జనసేన పార్టీ సీనియర్ నేత పుచ్చకాయల నాగరాజు , మండల సంయుక్త కార్యదర్శి షేక్ రిజ్వాన్ టీమ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను హాజరయ్యారు. ముస్లిం ఉపవాస దీక్ష పరులతో కలిసి నమాజ్ చేసిన అనంతరం ఇఫ్తార్ విందు కార్యక్రమం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ రంజాన్ అంటేనే ఒక నియమ నిష్టలతో కూడుకున్న పండుగని, నిబద్ధతతో ఎలా జీవనం సాగించాలో చాటిచెప్పే ఓ వేడుక అన్నారు. అలాంటి పవిత్ర రంజాన్ మాసంలో కఠోర ఉపవాస దీక్షలు పఠిస్తూ ప్రత్యేక ప్రార్ధనలు చేయడం, అల్లాహ్ ను ఆరాధించడం సమాజానికి మంచి సందేశమన్నారు. శాంతి సౌభ్రాతృత్వంతో కలిసి మెలిసి ఉంటేనే జీవన సాఫల్యతకు నిజమైన నిర్వచమని పేర్కొన్నారు. ప్రతిఒక్కరూ శాంతి సామరస్యంతో మెలగాలని, కులమతాలకు అతీతంగా పండుగలను అందరూ కలిసిమెలిసి ఆనందంగా జరుపుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ గన్నవరం నియోజకవర్గ సమన్వయకర్త చలమల శెట్టి రమేష్ బాబు , జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి అమ్మిశెట్టి వాసు , జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఏపీఐఐసీ డైరెక్టర్ మండలి రాజేష్ , విజయవాడ రూరల్ మండలం అధ్యక్షులు పొదిలి దుర్గారావు , ఉమ్మడి జిల్లా సెక్రెటరీ బండ్రెడ్డి రవి , డాక్టర్ కొండవీటి సంతోష్ కృష్ణ , మండల ఉపాధ్యక్షులు పసుపులేటి భాస్కర్ ,పార్టీ సీనియర్ నాయకులు గరికపాటి శివశంకర్ , కొండవీటి ఈశ్వర్ రావు, జితేంద్ర గ, నైనవరం గ్రామ అధ్యక్షులు సిరిపరపు కృష్ణ , జనసేన పార్టీ సీనియర్ నాయకులు పురం శెట్టి నరసింహారావు , అన్నంశెట్టి నాగరాజు , చప్పిడి నాగేశ్వరరావు , గుర్రం మురళీకృష్ణ , వీర మహిళలు మేకల స్వాతి , సాగన బోయిన సుభాషిణి , పెంకల సుకన్య , తదితరులు గ్రామ పార్టీ నాయకులతోపాటు గ్రామ ప్రజలు ముస్లిం మైనార్టీ నాయకులు మత గురువులు, మత పెద్దలు పాల్గొన్నారు.

## సజావుగా పదో తరగతి పరీక్షలు

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**





విజయవాడ మార్చి 21 మనం బ్యూరో జిల్లాలో పదో తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగుతున్నాయని, పొరపాట్లకు తావులేకుండా పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.శుక్రవారం కలెక్టర్ లక్ష్మీశ.. విజయవాడ సూర్యారావుపేటలోని కర్నాటి రామ్మోహన్‌రావు మునిసిపల్ ఉన్నతపాఠశాల పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎలాంటి ఇబ్బందీ లేకుండా విద్యార్థులు పరీక్ష రాసేందుకు పాఠశాలలో చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. వేసవి నేపథ్యంలో తాగునీటికి , ఇతర వసతులకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. విద్యుత్ సరఫరాలోనూ ఎలాంటి సమస్యలు లేకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని, ప్రాథమిక చికిత్సకు చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. ప్రభుత్వ మార్గదర్శకాలను తు.చ. తప్పకుండా పాటించాలని, భద్రతతో పాటు చెక్ లిస్ట్ ప్రకారం అన్ని విషయాల్లోనూ జాగ్రత్తగా ఉండాలని అధికారులను, సిబ్బందికి కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.

## 18 సంవత్సరాల లోపు పిల్లలకు వివాహం చేయటం చట్టరీత్యా నేరం

**జగ్గయ్యపేట అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ న్యాయమూర్తి మైలబత్తుల శోభారాణి**







జగ్గయ్యపేట మార్చి 21 మనం న్యూస్ 18 సంవత్సరాల లోపు పిల్లలకు వివాహం చేయటం చట్టరీత్యా నేరమని జగ్గయ్యపేట అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ న్యాయమూర్తి మైల బత్తులశోభారాణి అన్నారు.మండలంలోని రామచంద్రుని పేట గ్రామంలో గ్రామ సచివాలయంలో మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం న్యాయ విజ్ఞాన సదస్సు జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అన్నేపాగ సుందర్ రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మెజిస్ట్రేట్ శోభారాణి మాట్లాడుతూ ప్రో నోటు కేసులో అప్పు తీసుకునే వ్యక్తి ఖాళీ నోటును పూర్తిగా పూర్తి చేసిన తర్వాతనే డబ్బులు తీసుకొని సంతకం చేయాలని అన్నారు. ఖాళీ నోట్లు పై సంతకాలు చేస్తే ఇరుకును పడతారని తెలిపారు. ప్రతి ఇంట్లో మోటార్ సైకిల్ నేడు ఉంటున్నాయని ప్రతి వ్యక్తి హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని అన్నారు.18 సంవత్సరాల లోపు పిల్లలకి వాహనాలు నడపకూడదని వాహనం ఇచ్చిన తండ్రిపై నడిపిన వాహనదారుడుపై కూడా కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు. 18 సంవత్సరాల లోపు పిల్లలపై ఎటువంటి లైంగిక అఘాయిత్యాలు వంటివి జరిగితే వారిపై ఫోక్సో కేసు నమోదు అవుతుందని ఈ కేసు ప్రకారం 25 సంవత్సరాలు జైలు శిక్ష లేదా జీవిత ఖైదు వంటివి శిక్ష పడుతుంది అని అన్నారు. పిల్లలకు వివాహాలు చేయరాదని అటువంటి వివాహాలు చేసినట్లయితే తల్లిదండ్రులపై కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు .గ్రామీణ ప్రాంతంలో పిల్లలకు మంచి విద్యను అందించాలన్నారు గ్రామీణ ప్రాంతంలోని క్షణికావేశంలో చేసినటువంటి తప్పులు వలన కోర్టులు చుట్టూ తిరిగి కాలం డబ్బు ఖర్చు అవుతుందని అలా కాకుండా మూడు నెలలకు ఒకసారి నిర్వహించే లోక అదాలత్తులలో ఆ కేసులను రాజీచేసుకోవచ్చని తద్వారా కాలం డబ్బు ఆదా అవుతుందన్నారు. అనంతరం మేజిస్ట్రేట్ శోభారాణి బార్ అసోసియేషన్ అధ్యక్షులు సుందరావులను గ్రామ సర్పంచ్ మద్దుల రామకృష్ణ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏ జి పి ఎల్ నరసింహారావు, గ్రామ సర్పంచ్ మద్దుల రామకృష్ణ, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు దాసరి నాగేశ్వరరావు న్యాయవాదులు జుజ్జువరపు వెంకటరావు, కరిసే రత్నబాబు, జుజ్జువరపు అశోక్ కుమార్, రత్నబాబు, గ్రామ పెద్దలు పుట్టం అనంతరాములు, మద్దుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## సమీకృత పంట కుంటల ప్రాధాన్యాన్ని చాటిచెప్పండి

**వర్షాకాలం నాటికి కుంటలు ఏర్పాటు చేసుకునేలా రైతులను ప్రోత్సహించండి**

**జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**






విజయవాడ మార్చ్ 21 మనం ప్రతినిధి మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పొలాల్లో సమీకృత నీటికుంటలు ఏర్పాటు చేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలపై రైతులకు పెద్దఎత్తున అవగాహన కల్పించాలని, వర్షాకాలం నాటికి కుంటలు ఏర్పాటుచేసుకునేలా ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ జిల్లా నీటి యాజమాన్య సంస్థ అధికారులను ఆదేశించారు.శుక్రవారం గౌరవ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఉపాధి హామీ పథకం అమలుపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వర్చువల్‌గా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టరేట్ నుంచి కలెక్టర్ లక్ష్మీశ.. అధికారులతో కలిసి హాజరయ్యారు. అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో లక్ష్యాలకు అనుగుణంగా ఉపాధి హామీ పథకాన్ని విజయవంతంగా అమలుచేసేందుకు క్షేత్రస్థాయిలో తీసుకోవాల్సిన చర్యలపై ఉప ముఖ్యమంత్రివర్యులు దిశానిర్దేశం చేశారు. వేసవిలో ఉపాధి హామీ వేతనదారులకు తాగునీరు, నీడ, ఇబ్బందిలేని పనివేళలు సహా కల్పించాల్సిన ఇతర సౌకర్యాలపై సూచనలు చేశారు. రోజువారీ సగటు వేతనం రూ. 300 వచ్చేలా చూడటంతో పాటు ఉపాధి హామీ పథకం అనుసంధానంతో చేపడుతున్న సమీకృత పంట కుంటలు, వివిధ పనులపైనా మార్గనిర్దేశం చేశారు. వీసీ అనంతరం కలెక్టర్ లక్ష్మీశ జిల్లా నీటి యాజమాన్య సంస్థ, పంచాయతీరాజ్ అధికారులతో మాట్లాడుతూ వర్షపు నీటిని నిల్వ చేసుకునేందుకు నీటికుంటలు ఏర్పాటు చేసుకోవడం వల్ల పంటకు కావాల్సిన నీటికి ఇబ్బందిలేకుండా ఉండటంతో పాటు నేల కోతకు గురికాకుండా, పోషకాల క్రమక్షయం జరక్కుండా అడ్డుకునేందుకు, భూగర్భ జలాలు పెరిగేందుకు దోహదం చేస్తాయన్నారు. పంట కుంటల్లో చేపలు పెంచుతూ, కుంట గట్లపై కూరగాయలు పెంపకం చేపట్టి అదనపు ఆదాయం కూడా పొందొచ్చని.. ఈ సమీకృత పంట కుంటల లాభాలను రైతులకు వివరించాలన్నారు. జిల్లాలో 289 గ్రామ పంచాయతీల పరిధిలో 2,713 కుంటలు మంజూరయ్యాయని.. స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకొని యుద్ధప్రాతిపదికన పనులు ప్రారంభించి, పూర్తయ్యేలా చూడాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.సమావేశంలో డ్వామా పీడీ ఎ.రాము, డీపీవో పి.లావణ్య కుమారి తదితరులు పాల్గొన్నారు.